క్లుప్తంగా

ఆర్థికసాయం అందజేత

రామగిరి (నల్లగొండ) : తిప్పర్తి మండలంలోని తిప్పలమ్మగూడెంలో అనారోగ్యంతో బాధపడుతున్న పలువురికి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆదివారం ఆర్థిక సహాయం అందజేశారు. వల్లపురెడ్డి సుధాకర్‌రెడ్డికి రూ.30 వేలు, తోట మల్లమ్మకు రూ. 20 వేలు, దూదిమెట్ల కోటేష్‌కు రూ. 20 వేలు, జానయ్యగౌడ్‌కు రూ. 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జగన్‌రెడ్డి, సతీష్, సందీప్, శివ, శ్రీనివాస్‌రెడ్డి, సైదులు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమానికి వితరణ

నకిరేకల్ : మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన లిటిల్ సోల్జర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సూర్యాపేట శివారులోని దురాజ్‌పల్లిలో ఉన్న అన్నపూర్ణ చారిటబుల్ ట్రస్ట్ (ఆలేటి ఆటమ్ ఆశ్రమం)కు 1000 జతల పాత దుస్తులను అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధి బ్రహ్మదేవర నరేష్ కర్నాటి నరేష్, నక్క శివ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల చేయూత



నగదు అందజేస్తున్న మిత్రులు

నకిరేకల్ : మండలంలోని నోముల జెడ్పీ హైస్కూల్ 1986–87 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు తమ మిత్రుల కుటుంబాలకు ఆదివారం ఆర్థికసాయం అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న మాచర్ల నాగయ్య, మాచర్ల వీరస్వామి, ఆర్థిక ఇబ్బందులు పడుతున్న అలవాల పద్మలకు రూ.20 వేల చొప్పున, చనిపోయిన మిత్రులు యాదరెడ్డి, కొండ వెంకన్న కుటుంబాలకు రూ.20 వేల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చొగాని యాదగిరి, దొంత దామోదర్, సామ నాగిరెడ్డి, అల్వాల సాంబయ్య, దర్శనం వెంకన్న, చింత పీరయ్య, అబ్బగోని సైదులు, నర్సింగ్ వెంకన్న,తీగల సోమిరెడ్డి, దిండుగాళ్ల వెంకన్న, యలిజాల వెంకన్న, గడగోజు నర్సింహాచారి, గుండగోని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలి

చిట్యాల : భవిత విద్యా వనరుల కేంద్రంలో పనిచేస్తున్న ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్(టీఐఈఆర్‌టీపీ)లకు ఉద్యోగ భద్రత కల్పించి రెగ్యులరైజ్ చేయాలని టీఐఈఆర్‌టీపీ రాష్ట్ర అడ్వయిజర్ బోయ శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మానసిక, శారీరక దివ్యాంగుల విద్యాభివృద్ధికి అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్న టీఐఈఆర్‌టీ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు.

వెంచర్ యజమానులపై చర్యలు తీసుకోవాలి

చిట్యాల : మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో దాదాపు 10 వెంచర్లు నిబంధనలు పాటించకుండా ఏర్పాటు చేశారని, ఈ విషయంలో సంబంధిత రియల్ ఎస్టేట్ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ మాజీ సర్పంచ్ ఎసిరెడ్డి బుచ్చిరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో అధికారులను కోరారు. వెంచర్‌లలో పది శాతం భూమిని గ్రామ పంచాయతీకి కేటాయించాల్సి ఉండగా ఎలాంటి నిబంధనలు పాటించడం లేదని, ఈ విషయమై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

బస్‌పాస్‌ల పంపిణీ



బస్‌పాస్‌లు అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మర్రిగూడ : మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పలువురు దివ్యాంగులకు కాంగ్రెస్ నాయకులు ఆదివారం బస్‌పాస్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ సిరిపంగి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి మాదగోని కృష్ణయ్య, కారింగు నర్సింహ, నక్క కిరణ్, కారింగు దేవేందర్, వడ్డె లచ్చయ్య, లపంగి అచ్చయ్య, పగిళ్ల మల్లేషలు పాల్గొన్నారు.

ఆలయంలో మహాయజ్ఞం



మహాయజ్ఞంలో పాల్గొన్న భక్తులు

కట్టంగూర్ : మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నారాయణస్వామి ఆలయంలో ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆలయ పూజారి శ్రీరామడుగు శ్రీనివాసశర్మ ఆదివారం మహాయజ్ఞం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మీ నారాయణస్వామికి షష్ఠమ మహాయజ్ఞం, కనకదుర్గ మాతకు, శ్రీచక్రానికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్త రాంమూర్తి శోభ, బండారు యాదయ్య నాగమ్మ, కర్నాటి శ్రీనివాస్, గుడిపాటి శ్రీనివాస్, గుడిపాటి పద్మ, సూరిశెట్టి స్రవంతి, గుండు స్వరూప, బండారు అరుణ్‌కుమార్, ఇల్లందుల సంతోష్ పాల్గొన్నారు.

ఊరూరా ముత్యాలమ్మ బోనాలు

నల్లగొండ : పట్టణంలోని 26వ వార్డు అక్కచల్మలో ఆదివారం ముత్యాలమ్మ బోనాల పండుగ నిర్వహించారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. దుబ్బ మధు, కత్తుల కోటి, గాలి నాగరాజు, మామిడి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

హ్యాపీ హోమ్స్‌లో బోనాల పండుగ

రామగిరి(నల్లగొండ) : నల్లగొండ పట్టణంలోని మిర్యాలగూడ రోడ్డులో గల హ్యాపీ హోమ్స్‌లో ఆదివారం బోనాల పండుగ నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పాల్గొని కాలనీలోని ముత్యాలమ్మ గుడి వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు ముత్తినేని శ్యాంసుందర్, మల్లికార్జున్‌గౌడ్, శేషయ్య, తిరుమల శ్రీను, సురేష్‌రెడ్డి, హేమంత్‌రెడ్డి, డి.రాములు, జగన్‌మోహన్‌రెడ్డి, కిశోర్‌రెడ్డి, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కనగల్ మండలంలో..

కనగల్ : మండల పరిధిలోని దోరెపల్లి, శాబ్దుల్లాపురం, చిన్నమాదారం గ్రామాల్లో ఆదివారం గ్రామస్తులు శ్రావణమాసం ఊర బోనాల వేడుకలను వైభవంగా నిర్వహించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో గ్రామదేవతలకు, బొడ్రాయికి మొక్కుకొని ముత్యాలమ్మకు బోనం నైవేద్యంగా సమర్పించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌లు అయితగోని యాదయ్యగౌడ్, దేప నరేందర్‌రెడ్డి, దాసిరెడ్డి జ్యోతిరవీందర్ రెడ్డి, మెరుగు సైదిరెడ్డి, దేవేందర్‌రెడ్డి, శెట్టి వీరేశం, వట్టికోట దుర్గ తదితరులున్నారు.

ముత్యాలమ్మ ఆలయానికి విరాళం

కనగల్ మండల పరిధిలోని కట్టవారిగూడెం గ్రామంలో నిర్మిస్తున్న ముత్యాలమ్మ ఆలయానికి ఆదివారం ఆర్‌కేఎస్ ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజు రూ.50 వేల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన బోనాల పండుగలో పాల్గొని పూజలు చేశారు.

గోపలాయపల్లి గ్రామంలో..

నార్కట్‌పల్లి : మండల పరిధిలోని గోపలాయపల్లి గ్రామంలో ఆదివారం ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోసుల భద్రాచలం, దార యాదయ్య, మెరుగు మనోహర్, అల్ల పరమేష్, గోసుల నగేష్, సుదర్శన్, గోపాల్, నర్సింహ, కోటేష్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి మండలంలో..

నాంపల్లి : మండల వ్యాప్తంగా ఆదివారం బోనాల వేడుకలు నిర్వహించారు. పెద్దమ్మతల్లి, ముత్యాలమ్మ, మడేలయ్య బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

మునుగోడు మండలంలో..

మునుగోడు : మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో ఆదివారం ముత్యాలమ్మ బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. ముత్యాలమ్మ ఆలయాలకు వెళ్లి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

మర్రిగూడ మండలంలో..

మర్రిగూడ : మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి, మర్రిగూడ, కుదభక్షపల్లి గ్రామాలతోపాటు పలు గ్రామాల్లో ఆదివారం ముత్యాలమ్మ బోనాల వేడుకలు నిర్వహించారు. అమ్మవారికి బోనం నైవేద్యంగా సమర్పించారు. జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, సర్పంచ్ నల్ల యాదయ్య, వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేష్‌గౌడ్, దళితబంధు జిల్లా కమిటీ సభ్యుడు లపంగి నర్సింహ, ఉప సర్పంచ్ కొండా మహేందర్, కొలుకులపల్లి యాదయ్య, పాండుగౌడ్, పార్వతమ్మగిరీష్, శ్రీరాములు, ముత్తయ్య, నర్సింహ, వెంకటయ్య, యాదయ్య, మల్లేష్ పాల్గొన్నారు.



గట్టుప్పల్ మండల కేంద్రంలో బోనం తీసుకెళ్తున్న సర్పంచ్ ఇడెం రోజా



నల్లగొండ పట్టణంలోని హ్యాపీ హోమ్స్‌లో వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కంచర్ల



నల్లగొండ : పూజలో పాల్గొన్న గుమ్ముల మోహన్‌రెడ్డి



మునుగోడులో..



మర్రిగూడ : రాంరెడ్డిపల్లిలో..



నాంపల్లి : వడ్డెపల్లిలో..



కనగల్ : కట్టవారిగూడెం గ్రామంలో..



నార్కట్‌పల్లి : గోపలాయపల్లిలో బోనాల వేడుకల్లో పాల్గొన్న గ్రామస్తులు



కనగల్ : దోరెపల్లిలో వేడుకల్లో పాల్గొన్న మహిళలు, గ్రామస్తులు

బీజేపీ టికెట్‌కు దరఖాస్తు

కట్టంగూర్ : నకిరేకల్ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించాలని కోరుతూ మండలంలోని అయిటిపాముల గ్రామానికి చెందిన బీజేపీ మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు గోలి మహేశ్వరి ఆదివారం హైదరాబాదులోని బీజేపీ కార్యాలయంలో దరఖాస్తు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గోలి ప్రభాకర్, మండల అధ్యక్షుడు నూకల సుధాకర్‌రెడ్డి, పలస శ్రీను, రాచకొండ గోపి, యానాల శ్రీనివాసరెడ్డి, డాకయ్య, చిన్నేటి జాని ఉన్నారు.

చిట్యాల : బీజేపీ చిట్యాల మున్సిపాలిటీ అధ్యక్షుడు కూరెళ్ళ శ్రీను, నకిరేకల్ నియోజకవర్గ కిసాన్ మోర్చా కన్వీనర్ జిట్ట కృష్ణ ఆదివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. వారి వెంట స్థానిక నాయకులు ఉన్నారు.

సీపీఎం నాయకుల నిరసన

నాంపల్లి : నిత్యావసర సరుకులు, పెట్రోల్, డీజిల్ ధరలను అదుపు చేయడంలో కేంద్రం విఫలమైందని ఆరోపిస్తూ ఆదివారం మండలంలోని పస్నూరు గ్రామంలో సీపీఎం నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. వాసిపాక ముత్తిలింగం, వెంకటయ్య, సైదులు, పర్వతాలు, నర్సింహ్మ, యాదమ్మ, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయం వద్ద భక్తుల సందడి

కనగల్ : భక్తుల పాలిట కొంగు బంగారంగా విరాజిల్లుతున్న దర్వేశిపురం(పర్వతగిరి) శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయానికి ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. మహిళలు పసుపు, కుంకుమార్చన, అభిషేకాలు చేశారు. అమ్మవారికి బోనాలు నైవేద్యంగా సమర్పించారు. ఈఓ జయరామయ్య, చైర్మన్ అల్గుబెల్లి నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

నేడు భూమిపూజ

కనగల్ : బుడుమర్లపల్లి గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ భక్తాంజనేయ, సీతారామచంద్రస్వామి ఆలయ భూమి పూజ కార్యక్రమం సోమవారం నిర్వహించనున్నట్లు ఆ గ్రామ సర్పంచ్ కారింగు పార్వతమ్మజానయ్యగౌడ్, ఆలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి

కేతేపల్లి : పేదల సంక్షేమం కోసం బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై యువకులు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. కొత్తపేట గ్రామానికి చెందిన వంద మంది యువకులు ఆదివారం నకిరేకల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చిరుమర్తి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్‌ఎస్‌లో చేరిన ప్రతి కార్యకర్త కుటుంబానికి పార్టీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. బీఆర్‌ఎస్‌లో చేరినవారిలో తండు వెంకటేష్, పోరెండ్ల కాశయ్య, శివప్రసాద్, నాగరాజు, రాచకొండ సతీష్, జూలూరి ఉపేందర్, జూలూరి సైదులు, చట్టిమల్ల మహేష్, పోరెండ్ల రాజేందర్, సాయి, తండు అశోక్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఏఎంసీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, జెడ్పీటీసీ బొప్పని స్వర్ణలతసురేష్, సర్పంచ్ జానకిరాములు, ఉప సర్పంచ్ తండు రాములు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు మారం వెంకట్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు రాచకొండ సైదులు, ఆర్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ మునగ లింగమూర్త తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కంఠమహేశ్వరస్వామి కల్యాణం



పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కట్టంగూర్ : గౌడ కులస్తుల ఆరాధ్య దైవం కంఠమహేశ్వరస్వామి సురమాంబదేవి కల్యాణాన్ని ఆదివారం మండలంలోని బొల్లేపల్లి గ్రామంలో గౌడ కులస్తులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అందంగా అలంకరించిన బోనాలను తీసుకెళ్లి నైవేద్యాన్ని స్వామివారికి సమర్పించారు. భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. మోకు ముస్తాదులకు గౌడ కులస్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. జెడ్పీటీసీ తరాల బలరాములు, ఎర్ర ఉపేందర్, గాదగోని శ్రీను, ఊట్కూరి శంకర్, కల్మెర రాజు, ఎర్ర మహేష్, గట్టిగొర్ల రాజు మేడ కొండల్ ఎర్ర మధు, బండారు కుమారస్వామి, వర్రె నవీన్, ఊట్కూరి రవీందర్, జంజిరాల రవి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కిశోర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిక

శాలిగౌరారం : బీఆర్‌ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. మండలంలోని ఆకారం గ్రామానికి చెందిన బీఎస్పీ గ్రామశాఖ అధ్యక్షుడు గద్దల లక్ష్మణ్‌తో పాటు మరో 20 మంది కార్యర్తలు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న ఆధ్వర్యంలో ఆదివారం తిరుమలగిరిలోని ఎమ్మెల్యే నివాసంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిశోర్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు బీఆర్‌ఎస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో బొడ్డు రవి, శ్రీను, మహేష్, శంకరయ్య, మధు, రాజేష్, సైదులు తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు నాగరాజు, పాండు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్

ఎంపీపీకి పరామర్శ



తిప్పర్తి ఎంపీపీ విజయలక్ష్మిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

రామగిరి(నల్లగొండ) : ఇటీవల అనారోగ్యానికి గురైన తిప్పర్తి ఎంపీపీ నాగులవంచ విజయలక్ష్మిని ఇండ్లూరులోని ఆమె నివాసంలో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి వనపర్తి నాగేశ్వర్‌రావు, నాగులవంచ లింగరావు, కందుల లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

తిప్పలమ్మ రథోత్సవం

తిప్పర్తి మండల పరిధిలోని తిప్పలమ్మగూడెంలో ఆదివారం తిప్పలమ్మ(బాలా త్రిపుర సుందరి) రథోత్సవం, బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి వేడుకల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, సర్పంచ్ రొట్టెల రమేష్, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, వనపర్తి నాగేశ్వర్‌రావు, కందుల లక్ష్మయ్య, జాకటి మోష తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మకు ఘన నివాళి

చిట్యాల: తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ వర్ధంతిని చిట్యాల, వెలిమినేడులో ఆదివారం రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రుద్రారపు భిక్షం, ఎంపీటీసీ గోలనుగొండ దశరథ, ఎద్దులపురి కృష్ణ, రుద్రారపు పెద్దులు, గోలి గణేష్, బాతరాజు రవీందర్, గోలి మహేష్, సాగర్ల అశోక్, దామనూరి కృష్ణ, దామనూరి ఈశ్వర్, దూదిగామ అశోక్, దూదిగామ మత్స్యగిరి, పృథ్వి, గోలి నర్సింహ, గోలి శంకరయ్య, వడ్డెపల్లి రాములు పాల్గొన్నారు. అదేవిధంగా చిట్యాల, ఉరుమడ్ల, చిన్నకాపర్తి గ్రామాల్లో ఐలమ్మ వర్ధంతిని సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, ఐతరాజు నర్సింహ, అర్రూరి శ్రీను, రుద్రారపు పెద్దులు, నారబోయిన శ్రీనివాసులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : మండలంలోని ఏపీ లింగోటంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం చాకలి ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి రజక సంఘం నాయకులు చెరుకు పెద్దులు, నలపరాజు సైదులు పూలమాల వేసి నివాళులర్పించారు.

శాలిగౌరారంలో..

శాలిగౌరారం: మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ 38 వర్ధంతిని రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. కాందారి నాగయ్య, దొనకొండ వెంకన్న, అనుముల సతీష్, హరీష్, భరత్, పాల్గొన్నారు.

కట్టంగూర్‌లో..

కట్టంగూర్ : తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ 38వ వర్ధంతిని ఆదివారం మండలకేంద్రంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి సమితి జిల్లా ఉపాధ్యక్షుడు చెరుకు శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులర్పించారు. రెడ్డిపల్లి సాగర్, చెరుకు రామన్న, రెడ్డిపల్లి శంకర్, రెడ్డిపల్లి మనోహర్, చిక్కుల లింగయ్య, చెరుకు రమేష్, శంకర్, సత్యం, మల్లికార్జున్, చెరుకు సైదులు, వెంకన్న, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

చండూరు : రజక సంఘం ఆధ్వర్యంలో చండూరు మున్సిపల్ కేంద్రంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు భూతరాజు దశరథ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో దేవయ్య, మల్లేశం, పాండు, భూతరాజు వెంకన్న, సతీష్, రవి, రాంగోపాల్, నరేష్, స్వామి, శ్రీకాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

గట్టుప్పల మండల కేంద్రంలో ..

చండూరు(గట్టుప్పల్) : గట్టుప్పల మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం చాకలి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి రజక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు పగిళ్ల భిక్షం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పగిళ్ల శంకర్, ఆది, సాయిబాబా, రాములు, హనుమంతు, రమేష్ కర్నాటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మునుగోడులో..

మునుగోడు : చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఆమె చిత్రపటానికి మునుగోడు అంబేద్కర్ చౌరస్తాలో రజక సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం మండల అధ్యక్షుడు బాతరాజు సత్తయ్య, రేవెల్లి సైదులు, ఆనగంటి కృష్ణ, నర్సింహ, సుధాకర్, సత్యం, లింగస్వామి, యాదయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : చాకలి ఐలమ్మ 38వ వర్ధంతిని మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఆదివారం ఘనంగా నిర్వహించారు. రజక సంఘం మండల అధ్యక్షుడు కొలుకులపల్లి యాదయ్య, సర్పంచ్ నల్ల యాదయ్య, బీజేపీ మండల అధ్యక్షుడు రాందాసు శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య, పగడాల లింగయ్య, జమ్ముల వెంకటేష్‌గౌడ్, ఎలిమినేటి సత్తిరెడ్డి, రాపోలు యాదగిరి, సాయిరాం, శ్రీనునాయక్, పుప్పాల యాదయ్య, పగడాల రఘు తదితరులు పాల్గొన్నారు.



చిట్యాల : ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రజక సంఘం నాయకులు



నార్కట్‌పల్లి : ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



గట్టుప్పల్ మండల కేంద్రంలో..



కట్టంగూర్‌లో..



శాలిగౌరారంలో..



మునుగోడులో..



మర్రిగూడలో..



చండూరు మున్సిపల్ కేంద్రంలో..

సరుకులు అందజేత

చండూరు : మున్సిపల్ కేంద్రానికి చెందిన ఏలె వజ్రమ్మ ఒంటరి నిరుపేద వృద్ధురాలు పూట గడవని స్థితిలో ఉండడంతో చేనేత పరిరక్షణ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఆమెకు నెల రోజులకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేశారు. చండూరు పట్టణానికి చెందిన చిలుకూరి మణి, గంజి అశోక్, చెరుపల్లి అంబరీష్, కలిమికొండ కిరణ్, చెరుపల్లి పద్మిరాజ్, కర్నాటి రవి, కోమటి రాఘవేంద్ర, సమితి అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్, ఏలే శ్రీనివాస్, కర్నాటి శ్రీనివాసులు, చెరుపల్లి కృష్ణ, రాపోలు వెంకటేశం, సంగెపు శ్రీను, రావిరాల అశోక్ నేత, వర్కాల విజయ్‌కుమార్, చెరుపల్లి నరేష్, చెరుపల్లి వెంకన్న, ఏలే నరేందర్ పాల్గొన్నారు.



నిత్యావసర సరుకులు అందజేస్తున్న చేనేత పరిరక్షణ సమితి సభ్యులు

మాజీ సర్పంచ్ మృతి

కేతేపల్లి : మండలంలోని కొండకిందిగూడెం మాజీ సర్పంచ్ కందుకూరి గంగమ్మ(80) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందింది. గంగమ్మకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. గంగమ్మ మృతదేహాన్ని టీపీసీసీ నేత దైద రవీందర్ సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి అంజన్ యాదవ్, మాజీ సర్పంచి దోనాల సాయిరెడ్డి, నాయకులు లగిశెట్టి శేఖర్, ఎండీ.యూసుఫ్, రాజశేఖర్, వంటిపాక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.